RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 11 ఆదివారం సంపుటి : 28 సంచిక : 32



2లో

## తెలుగుదేశం పార్టీలో చేరిన 25 కుటుంబాలు

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



2లో

అగ్ని న్యూస్, తర్లుపాడు: తర్లుపాడు మండలం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి శనివారంప్రారంభించారు. తర్లుపాడు లో రైతు భరోసా కేంద్రం ను కాంట్రాక్టర్ నడికట్టు భాస్కర్ రెడ్డి, మిర్జపేట రైతు భరోసా కేంద్రం మురారి వెంకటేశ్వర్లు, మీర్జాపేట సచివాలయ కాంట్రాక్టర్ దేవిరెడ్డి రమేష్ రెడ్డి, మీర్జాపేట హెల్త్ సెంటర్ కార్యాలయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, పలువురు నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే అన్నా కుటుంబ సభ్యులు

- ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ





అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ ఇలవేల్పు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వకర్త అన్నా రాంబాబు, సతీమణి దుర్గా కుమారి, కుమారుడు అన్నా కృష్ణ చైతన్య లు శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు,అన్నా కుటుంబ సభ్యులకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు ఎమ్మెల్యే అన్నా కుటుంబ సభ్యులను ఘనంగా ఆహ్వానించి సన్మానించారు.

# ఎమ్మెల్యే అన్నా ను కలిసిన పోలీసు అధికారులు



అగ్ని న్యూస్,మార్కాపురం: గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు ను మార్కాపురం సర్కిల్ పోలీసులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్ఐ

2లో

## మహిళలు స్వతహాగా అభివృద్ధి చెందాలి

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మహిళలు స్వతహాగా అభివృద్ధి చెందాలని యర్రగొండపాలెం వైసీపీ ఇన్ఛార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. త్రిపురాంతకం



లో శనివారం జరిగిన వైఎస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల సంక్షేమం కోసం సీఎం జగన్ పాటు పడుతున్నారని, మహిళలు జగన్ కు అండగా నిలవాలని తాటిపర్తి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చిన ఇన్చార్జి చంద్రశేఖర్




అగ్ని న్యూస్

యర్రగొండపాలెం:గత వారం రోజులుగా నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులుని యోజకవర్గం కొన్ని మండలాల్లో, కొన్ని గ్రామాలలో చోటు చేసుకుంటున్నాయి.ఈ విషయాన్ని నాయకులు ఎర్రగొండపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాటి పర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకు వెళ్లగా కొంత మొత్తం తన సొంత నిధులతో నియోజకవర్గంలో పలు గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా వాటర్ సప్లై చేసుకునేందుకు హామీ ఇవ్వడంతో దీనితో ప్రజలకు కొంత నీటి సమస్యకు పరిష్కారం జరిగిందని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా వచ్చిన వెంటనే ప్రజల సమస్యలుతన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యకు తన వంతు పరిష్కారం చూపిస్తూ ప్రజల మన్ననలు పొందడంలో తాటిపర్తి చంద్రశేఖర్ ముందంజలో ఉన్నాడని నియోజకవర్గ ప్రజలు చెప్పుకోవడం విశేషం.

## ఎమ్మెల్యే కేపీని కలిసిన తహసిల్దార్



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం ఎమ్మెల్యే,గిద్దలూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి కేపీ నాగార్జున రెడ్డిని, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కాపురం తహసీల్దార్ కె. రవికుమార్ శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో:

## తెలుగుదేశం పార్టీలో చేరిన 25 కుటుంబాలు

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో గజ్జలకొండ ఎస్సీ పాలెం కు చెందిన 25 కుటుంబాలు టీడీపీ లో చేరారు. శనివారం మండలంలోని గజ్జలకొండ ఎస్సి పాలెం లో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీకి చెందిన 25కుటుంబాలు జమ్మలమూడి బక్కయ్య, శేషం ఇశ్రాయేలు, జమ్మలమూడి సద్దకట్టయ్య, జమ్మలముడి మత్తయ్య తదితరుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కందుల విఘ్నేష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు,సెనగ నాసర్ రెడ్డి,జంకె రమణారెడ్డి, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అన్నా ను కలిసిన పోలీసు అధికారులు

అబ్దుల్ రెహమాన్,గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్ లు, ఎమ్మెల్యే అన్నా ను పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో ఉన్న ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే అన్నా, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో పూజల అనంతరం ఇన్చార్జి బాధ్యతలు చేపట్టారు.దీనితో పలువురు అధికారులు, నాయకులు, అభిమానులు ఎమ్మెల్యే అన్నా ను కలిసి, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు సురక్షిత ప్రమాణాలు పాటించాలి

### - నగర పంచాయతీ కమిషనర్ వి శ్రీనివాసరావు



అగ్ని న్యూస్, గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని పలు రహదారులు, వీధులను గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి శ్రీనివాస రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో పాల్గొనే సమయంలో ఆరోగ్యం పై దృష్టి సారించాలని సూచించారు. ప్రధానంగా పురపాలక పరిశుభ్రత, ప్రాధాన్యత ప్రజలందరి పూర్తి బాధ్యత అని, సహకారం అవసరం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారులవెంట వీధుల్లో కాలువల్లో చెత్తను వేయరాదని చెత్త సేకరణకు వస్తున్న రిక్షాలోని చెత్తను వేయాలని ప్రజలను కోరారు.పారిశుద్ధ్య కార్మికులు విధులకు సమయమునకు హాజరై నిర్దేశిత ప్రాంతాల్లో విధులు కచ్చితంగా నిర్వహించాలని పారిశుద్ధ్య మెరుగులో శానిటేషన్ కార్యదర్శులు, కార్మికులు సమన్వయం చేసుకొని విధులు నిర్వహించాలని కొరారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ టపా వలి,వార్డు శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అగ్ని న్యూస్,గిద్దలూరు:పట్టణంలోని అమరావతి – అనంతపురం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ మినీ లారీ, ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. మృతుడు గిద్దలూరు కు చెందిన దూదేకుల ఖాదర్ వలీగా పోలీసులు గుర్తించారు. మొదట తీవ్రంగా గాయపడ్డ దూదేకుల ఖాదర్ వలిని కుటుంబ సభ్యులు గిద్దలూరు లోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. కానీ అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య వెల్లడించారు.

## బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజినీ కి శుభాకాంక్షల వెల్లువ



అగ్ని న్యూస్,మార్కాపురం: బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా మార్కాపురం పట్టణానికి చెందిన సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని నీ నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.జనసంఘ్ నాటి నుండి పార్టీకోసం పనిచేస్తూ పలు నియోజవర్గ, జిల్లా రాష్ట్ర స్థాయిలో వివిధ బాధ్యతలతో పాటు, నామినేటెడ్ పదవుల్లో  సీనియర్ నాయకురాలు సరోజినీ పనిచేశారు. పార్టీ అధిష్టానం ఆమె చేసిన సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో ఆమెకు కౌన్సిల్ సభ్యురాలిగా నియమిస్తూ ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా యువమోర్చా నాయకులు జీవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాస్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సత్యం, రామయ్య,పార్టీ శ్రేణులు ఆమెను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ జనసేనకే ?



అగ్ని న్యూస్, గిద్దలూరు: రాచర్ల మండలం గ్రామ సమీపంలో జెల్లి వారి పుల్లలచెరువు గ్రామ సమీపంలోని మన వనం లో జనసేన నాయకుడు ఆమంచి స్వాములు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గం లో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై సలహాలు, సూచనలు  తెలియజేశారు. పవన్ కళ్యాణ్ గిద్దలూరు నుంచి పోటీ చేయమని ఆదేశిస్తే గిద్దలూరు నుంచి పోటీ చేస్తాను అంటూ కార్యకర్తలకు  ఆమంచి స్వాములు హామీ ఇచ్చారు.పొత్తులో భాగంగా గిద్దలూరు సీటు జనసేన కు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




## గిద్దలూరు లో మారిన రాజ 'కీ' యం



అగ్ని న్యూస్, గిద్దలూరు: నియోజకవర్గంలో వై సి పి ఇంచార్జ్ నాగార్జున రెడ్డి సోదరుడు కృష్ణ మోహన్ రెడ్డి రాచర్ల మండలంలోని కొన్ని గ్రామాల్లో శనివారం పర్యటించారు. గిద్దలూరు లోని కొందరు ప్రముఖ వైసిపి నేతలతో ఆయన సమావేశం అయ్యారు. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులతో మంతనాలు చేశారు.ఈ సమావేశం లో ఇటీవల టీడీపీ ఇన్చార్జి అశోక్ రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరిన వారు ప్రత్యక్షం కావడం చర్చనీయాంశమైంది.కొంతమంది నిన్న టీడీపీ , నేడు వైసీపీ లోకి టచ్ లోకి రావడం గిద్దలూరు రాజకీయాల్లో సంచలనం సృష్టించింది.

## నేడు యాత్ర 2 సినిమా ఉచిత ప్రదర్శన




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఆదివారం యాత్ర 2 సినిమా ఉచితంగా ప్రదర్శించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి చిన్న ఓబుల రెడ్డి తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయ కర్త తాటిపర్తి చంద్రశేఖర్ అధ్వర్యంలో యర్రగొండపాలెం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమా హాల్ లో నేటి సాయంత్రం 6.00 గంటలకు యాత్ర -2 సినిమా ఉచితంగా ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఈ గొప్ప అవకాశాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ ఐదు మండలాల పరిధిలోని ఎంపీపీలు,జెడ్పీటీసీలు,మండల పార్టీ అధ్యక్షులు,జే సి యస్ కన్వీనర్లు,మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు,గ్రామ జే సి యస్ కన్వీనర్లు,గ్రామ పార్టీల అధ్యక్షులు,గ్రామ నాయకులు,గృహ సారథులు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు సభ్యులు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరు ఈ చిత్ర ప్రదర్శన ను తిలకించాలని ఆయన కోరారు.



# ఆర్యవైశ్యులతో

## కృష్ణమోహన్ రెడ్డి సమావేశం





అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శనివారం ఆర్యవైశ్యులతో గిద్దలూరు వైసిపి ఇన్ ఛార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులతో కాసేపు కృష్ణమోహన్ రెడ్డి ముచ్చటించారు. ఆర్యవైశ్యులందరం కుందూరు నాగార్జున వెంటే ఉంటామని కృష్ణమోహన్ రెడ్డికి మాటిచ్చారు. అనంతరం కుందూరు కృష్ణమోహన్ రెడ్డి ని ఆర్యవైశ్యులు శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఓవరం లాంటిది

## - వైసీపీ ఇన్చార్జి తాటిపర్తి



అగ్నిన్యూస్,త్రిపురాంతకం: సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఓవరం లాంటిదని యర్రగొండపాలెం వైసీపీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు.త్రిపురాంతకంకు చెందిన చింతపల్లి వెంకటేశ్వరరావు రూ. 1.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను యర్రగొండపాలెం వైసీపీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆయన నివాసంలో అందజేశారు. అనంతరం ఆయన ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పొన్నా వెంకట లక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు ఆళ్ళ ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ప్రారంభిస్తే అడ్డుకుంటాం

## - ఆప్ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్




అగ్ని న్యూస్,మార్కాపురం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ప్రారంభిస్తే అడ్డుకుంటామని, ప్రాజెక్టు నిర్మాణంపై నిజంతెలపాలని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమ్ఆద్మీ పార్టీజిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ హెచ్చరించారు.ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు వెలుగొండ ప్రాజెక్టు సమస్యలను పరిష్కరించాలని, మార్కాపురం జిల్లాగా ప్రకటన చేయాలని కోరుతూ శనివారం రిలే దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులు మంజూరు చేయకుండా, నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయడానికి అవసరమయ్యే 1800 కోట్లు నిధులు ఇవ్వకుండా,ప్రాజెక్టు పూర్తయిందని మభ్యపెడుతూ ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని కల్లబొల్లి మాటలతో కాలయాపన చేసే మీ కుటిల బుద్ధులు ఆపాలని కోరారు. కొందరి స్వార్ధ రాజకీయాల వలన మార్కాపురం జిల్లా కాలేకపోయిందని, వెంటనే మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు అందె నాసారయ్య, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ చైర్మన్ కందుల రామిరెడ్డి, సిపిఐ (ఎం) నాయకులు గుమ్మా బాల నాగయ్య,ఉపాధ్యాయ సంఘ నాయకులు నల్లబోతుల శ్రీనివాసరావులు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టుపై,జిల్లాలోని పశ్చిమ ప్రాంతంపై రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదని అబద్ధపు వాగ్దానాలతో మోసపు మాటలతో మళ్లీ మోసం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం నిర్వాసితుల పక్షాన కలిసి పోరాటం చేస్తామని పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే దీక్షకు సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొమ్ము నవీన్ కుమార్, యన్.రమణయ్య నిర్వాసితులు ఎన్.సూరి జి.గురవయ్య, వై.మోషే, యల్. జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.









# కుంట లో రాత్రివేళ దర్జాగా కబ్జా

## - కాపాడాలని కలెక్టర్ కి విన్నపం










అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలోని హనుమాన్ జంక్షన్ (కుంట) లో ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు... గద్దల్లా వాలిపోతున్నారు.. కోట్ల రూపాయల విలువ చేసే భూమి అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు అని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దారవీడు మండలం,తోకపల్లి పంచాయితీ హనుమాన్ జంక్షన్ (కుంట) ,ఓబులక్కపల్లి గ్రామం కాపురస్తులు కంభంపాడు గ్రామం పంచాయితీ ఓబులక్కపల్లి గ్రామం లాగాసర్వే నెం.37/4లో యు. 1-48 సెంటు భూమి గవర్నమెంటు వారి భూమి అయిపుండిగా కుంట గ్రామం కాపురస్తులము సదరు భూమిని మాకు స్మశాన స్థలముగా 20 సం?ల నుండి వినియోగించు కుంటున్నామనీ కుంటలో గవర్నమెంటు వారి స్కూలు గాని,గుడిగాని, బస్ షెల్టర్ గాని లేవనీ సదరు భూమి గుంటూరు కర్నూలుకె.జి. రోడ్డుకు ఉత్తరం వైపు ఉందని సదరు భూమిలో స్కూలు, గుడి, బస్ స్టాప్ ప్రజల వినియోగార్ధం నిర్మించుటకు వీలుగావున్నదని,కాని సదరు స్థలమును మాకుతెలియని వ్యక్తులు ఆక్రమించి రాత్రుల సమయమందుయినుప రాడ్లను పాతి,రేకుల షెడ్లు నిర్మించినారనీ సదరు స్థలం ప్రస్తుతము ఐదు (5) కోట్ల విలువచేస్తుందనిఅర్జిదారులు తెలియజేస్తున్నారు.సంబంధిత అధికారుల ద్వారా సమగ్ర విచారణ జరిపించి,సదరు గవర్నమెంటువారి స్థలమును ఆక్రమించినవారిపై తగు చర్యలు తీసుకొని,సదరు స్థలముతో అక్రమముగా నిర్మించిన రేకుల షెడ్డులను తొలగించి, ప్రభుత్వ భూమిని ప్రజల వినియోగార్ధమైన గుడి, బడి, బస్ షెల్టరును నిర్మించి ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు కోరారు.



## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కోటయ్య



అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి మండలం నూతన ఎస్ఐ గా కోటయ్య బాధ్యతలు చేపట్టారు. శనివారం ఆయన విధుల్లో చేరారు. కోటయ్య గతంలో మార్కాపురం రూరల్, యర్రగొండపాలెం ఎస్ఐ గా పనిచేశారు.మంచి అధికారిగా కోటయ్య గుర్తింపు పొందారు. విధి నిర్వహణలో నిజాయితీగా పనిచేస్తా అని కోటయ్య స్పష్టం చేశారు. బాధ్యతలు చేపట్టిన కోటయ్య ను స్టేషన్ సిబ్బంది అభినందించారు.





పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511





Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)